ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -269 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 13 జనవరి 2026

## నల్లమలసాగర్ ప్రాజెక్టుతో
# ఎవరికీ నష్టం లేదు



**సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష**

**పోలవరం ప్రాజెక్టులో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు: చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి**

అమరావతి,**జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

**ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న**

**నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం**

**అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం**






# జలవివాదాలకు రిట్ వద్దు


**తెలంగాణ సర్కారుకు సుప్రీం షాక్**

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు**

**తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం**

**పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు. మిగతా 2లో...



# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

**సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు**

**నిర్ణీత సమయానికి నింగికెగిరిన పీఎస్ఎల్వీ-- సీ62**

**రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం**

**శ్రీహరికోట జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ నింగికెగిరింది. మిగతా 2లో...

## దివ్యాంగులకు మానవీయ
# కోణంలో సహకారం

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**

**'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్**

హైదరాబాద్,**జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేమిగతా 2లో...




2లో.

## కొత్త కార్యాలయానికి
# ప్రధాని మోదీ

**మారనున్న పీఎంవో చిరునామా**

**రాయ్‌సీనా హిల్స్ వద్ద సిద్ధమైన ప్రధాని కొత్త కార్యాలయం**

**'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఈ నెల 14 తర్వాత పీఎంవో తరలింపు ఉంటుందని అంచనా**

**స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి సౌత్ బ్లాక్ నుంచి మారనున్న పీఎంవో**

**మ్యూజియంగా మారనున్న ప్రస్తుత నార్త్, సౌత్ బ్లాక్‌లు**

# ఉద్యోగులు కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుక

**పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు నిధులు విడుదల**



అమరావతి,**జనవరి 12 రిపబ్లిక్ న్యూస్** :ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఏపీ సర్కార్ సంక్రాంతి కానుక ఇచ్చింది. డీఏ, వివిధ రకాల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. డీఏ, డీఆర్ ఎరియర్స్, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు రూ.2,653 కోట్ల నిధులు విడుదల చేసింది. మిగతా 2లో...

## యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది: జగన్

**జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి)**

**కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన జగన్**

**ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వ్యాఖ్య**



అమరావతి,**జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలనుమిగతా 2లో...

## ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

**14మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు**

అమరావతి,**జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఐఎఎస్‌లను బదిలీ చేసింది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్మిగతా 2లో...




## క్రీడా సంఘాల్లో
# ఆటగాళ్లకే పెద్దపీట

**భారత క్రీడా రంగంలో భారీ సంస్కరణలు...**

**క్రీడా సంఘాల పాలనపై కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ**

**పాలకవర్గాల్లో కనీసం నలుగురు మాజీ క్రీడాకారులకు తప్పనిసరిగా చోటు**

**క్రీడాకారుల కోటాలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పన**

**ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా జాతీయ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్**

**ఆరు నెలల్లోగా కొత్త నిబంధనలకు అనుగుణంగా బై-లాస్ మార్చుకోవాలని ఆదేశం**


2లో.

# కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ

## మారనున్న పీఎంవో చిరునామా

**'సేవా తీర్థ్'గా గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఢిల్లీ జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**



భారత ప్రధాని కార్యాలయం (పీఎంవో) చిరునామా త్వరలో మారనుంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అత్యాధునిక కార్యాలయ భవన సముదాయంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి 14 తర్వాత, మకర సంక్రాంతి అనంతరం ఆయన కొత్త కార్యాలయంలోకి ప్రవేశించవచ్చని ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచే పీఎంవో కార్యకలాపాలు సాగుతుండగా, 78 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ కార్యాలయం వేరే చోటుకు మారుతుండటం చారిత్రక ప్రాధాన్యం సంతరించుకుంది.రాయ్‌సీనా హిల్స్‌కు సమీపంలో, దారా షికో రోడ్డులో నిర్మించిన ఈ కొత్త భవన సముదాయానికి 'సేవా తీర్థ అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉన్నాయి. 'సేవా తీర్థ్–1'ను పీఎంవో కోసం, 'సేవా తీర్థ్–2'ను కేబినెట్ సెక్రటేరియట్ కోసం, 'సేవా తీర్థ్–3'ను జాతీయ భద్రతా మండలి కోసం కేటాయించారు. ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే కొత్త భవనంలోకి మారింది. ఇప్పుడు పీఎంవో కూడా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల రాకెట్ తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.
దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్–ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ -- సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

# యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది: జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన అన్నారు.ఈ పాలనలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమర్శించారు. ఇకనైనా మేల్కొని యువతకు అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# క్రీడా సంఘాల్లో ఆటగాళ్లకే పెద్దపీట

**ఢిల్లీ జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**

భారత క్రీడా రంగ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ క్రీడా సమాఖ్యల (చీుదీం) పాలకవర్గాల్లో మాజీ క్రీడాకారులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 'జాతీయ క్రీడా పాలన (జాతీయ క్రీడా సంస్థలు) నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 కింద ఈ కొత్త నియమాలను సోమవారం జారీ చేసినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ నిబంధనల ప్రకారం, ప్రతి జాతీయ క్రీడా సమాఖ్య జనరల్ బాడీలో 'అత్యుత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులు' (ూవీం) కోటాలో కనీసం నలుగురికి చోటు కల్పించాలి. వీరిలో 50 శాతం, అంటే ఇద్దరు మహిళలు ఉండటం తప్పనిసరి. అదేవిధంగా, ఎగ్జిక్యూటివ్ కమిటీలోనూ కనీసం నలుగురు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని స్పష్టం చేశారు. క్రీడాకారుల ఎంపిక కోసం వారి విజయాల ఆధారంగా ఒలింపిక్స్ పతక విజేతల నుంచి జాతీయ స్థాయి విజేతల వరకు 10 అంచెల ప్రమాణాలను నిర్దేశించారు. ఈ కోటాలో స్థానం పొందాలంటే క్రీడాకారులకు కనీసం 25 ఏళ్ల వయసు ఉండాలి, వారు క్రీడల నుంచి రిటైర్ అయి కనీసం ఏడాది గడిచి ఉండాలి.క్రీడా సమాఖ్యల ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు 'జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ను ఏర్పాటు చేయనున్నారు. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలి జైలు శిక్ష పడిన వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి, కమిటీలలో సభ్యులుగా ఉండటానికి అనర్హులుగా ప్రకటించారు.ఈ నిబంధనలు అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యలు తమ నియమావళి (బై–లాస్) సవరించుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక పరిస్థితుల్లో ఏదైనా సమాఖ్య దరఖాస్తు చేసుకుంటే, 12 నెలల పాటు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.

# ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

నుపుర్ అజయ్ కుమార్ నియమితులయ్యారు. గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి,విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్,తిరుపతి జేసీ, తుడా వైఎస్ ఛైర్మన్‌గా ఆర్.గోవిందరావు, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్,
వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం అయ్యారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మ బదిలీ అయ్యారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియామకంజరగింది. ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ అయ్యారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ నియమితులయ్యారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోభిక, గిరిజన్ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగానియామకం జరిగింది. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ అయివిశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ నియామకం జరిగింది. తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ అయి, పల్నాడు జిల్లా జేసీగా వి.సంజనా సింహ నియామకం అయ్యారు.

# పెండింగ్ బిల్లుల క్లీయరెన్స్‌కు నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్స్ కోసం రూ.1,100 కోట్లు, పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవులకు రూ.110 కోట్లు, ఈఏపీ, నాబార్డ్, సాస్కీ, సీఆర్ఐఎఫ్ పనులకు రూ.1,243 కోట్లు మంజూరు చేసింది. దీంతో మొత్తం 5.7 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

# జలవివాదాలకు రిట్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాదనలు విన్న సుప్రీంకోర్టు... ఈ పిటిషన్ ను కొనసాగించలేమని, ఈ కేసుతో కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలు కూడా ముడిపడి ఉన్నాయని వ్యాఖ్యానించింది. అందుకే, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు (మీడియేషన్ లేదా సివిల్ సూట్) ద్వారా పరిష్కారం కోరవచ్చని సూచించింది. దీంతో, తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు సింఘ్వీ తెలిపారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

## కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో



తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# నల్లమలసాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

(మొదటి పేజీ తరువాయి)

వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ౖ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.
తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

## సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ

అమరావతి,జనవరి 12:: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.

-----------

## హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్-2026 పోస్టర్ విడుదల



అంతర్జాతీయ హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్- 2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

---------------

## స్వామి వివేకానందకు సిఎం చంద్రబాబు నివాళి

అమరావతి,జనవరి 12:: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళి అర్పించారు. క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. యువతకు స్వామి ప్రేరణ అన్నారు.





# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**వివేకానందుడు దేశ యువతకు ఆదర్శప్రాయుడు -- చింతా సురేష్ బాబు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**

స్వామి వివేకానందుడి మాటలను తారకమంత్రంగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు అన్నారు.సోమవారం స్వామి వివేకానందుడి 163వ జయంతిని పురస్కరించుకుని కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు జనసేన సైనికులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కర్నూలు నగరంలోని రాజ్ విహార్ కూడలిలో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ, స్వామి వివేకానందుడు చిన్న వయసులోనే పాశ్చాత్య దేశాల్లో స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు ఇచ్చి ప్రపంచాన్ని ఆకట్టుకున్న మహనీయుడని అన్నారు. ఆయన ప్రసంగాలకు మంత్రముగ్ధులైన విదేశీయులు "భారతదేశంలో వివేకానందులాంటి మహానుభావులు ఉన్నారా?" అని ఆశ్చర్యపోయేవారని తెలిపారు. యువత ఆయన జీవితం, ఆలోచనలు, సందేశాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్ జనసేన పార్టీ జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కొండల్, సుధాకర్, షబ్బీర్, నాగరాజు, రవి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లు ప్రారంభం



**మహానంది, జనవరి12, (రిపబ్లిక్ న్యూస్).** వచ్చే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కావాలసిన ఏర్పాట్లను చేసేందుకు ఈఓ శ్రీనివాస రెడ్డి సోమవారం ప్రారంభించారు.వచ్చే నెల లో ఐదు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వుండేందుకు జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈఓ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ముందస్తునుండే ఏర్పాట్లు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈఓ మధు,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## పాములపాడు నూతన ఎస్సై పి.తిరుపాలు కు ఘనంగా సన్మానం

**చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.**



**పాములపాడు జనవరి 12 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండల నూతన ఎస్సై- పి.తిరుపాలు కు వేంపెంట గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి లు శాలువాలు కప్పి, తీపి గుర్తులుగా స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 లో, మన మండల ఎస్సై- పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని, అన్ని పండుగలు కూడా సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆనందంగా జరుపుకోవాలని, అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు యువతకు సూపరింటెండెంట్ డా. కె.వెంకటేశ్వర్లు పిలుపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత లక్ష్యసాధనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పెథలజీ హెచ్ఓడీ డా. బాలేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శైలజా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శహానాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

## భూముల రి సర్వేలో నిర్లక్ష్యం వద్దు: తహసిల్దార్ పార్వతి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**

భూముల రీసర్వే లో నిర్లక్ష్యం వహించరాదని తహసిల్దార్ పార్వతి హెచ్చరించారు. సోమవారం స్థానిక పరిపాలన భవనంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్వోలు, సర్వేయర్లతో రిసర్వ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు రీసర్వే అవగాహన కల్పించాలన్నారు రికార్డు పరంగా సర్వే చేయించాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత సమయంలోపు రీసర్వ్ చేసి రికార్డులను ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా రిసర్వె చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## చనిపోయిన వేంపెంట సత్యమయ్య కుటుంబానికి సింగపూర్ నాగేశ్వరావు తరఫున 5000 ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ



**పాములపాడు జనవరి 12 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో చనిపోయిన పట్నం.సత్యమయ్య పార్థివ దేహానికి గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు ఒ అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరఫున 5000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో (డిసి)వైస్ చైర్మన్ ఆల్ఫ్రెడ్, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు,మాజీ ఎంపిటిసి శివకుమార్, రాజేష్, ప్రసాద్ రత్నాకర్, కొప్పుల సుధాకర్, సురేష్, పట్నం యోసేపు, కృష్ణ, పట్నం నాగన్న, బోనపల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో 'పీఐఈ'నే కీలకం.. ప్రణాళికతో చదివితేనే విజయం.

**ప్రతిభ అకాడమీ ఉచిత డెమోకు విశేష స్పందన. - డీఎస్సీ అభ్యర్థులకు 'నంద్యాల ప్రతిభ అకాడమీ ' దిశానిర్దేశం.**

**కొలువుల జాతరలో విజేతలుగా నిలవాలి: నిపుణుల పిలుపు. -17 నుంచి ప్రతిభ అకాడమీలో నూతన బ్యాచ్‌లు.**



**నంద్యాల, జనవరి 12,(రిపబ్లిక్ న్యూస్):**ఉపాధ్యాయ కొలువు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులకు విద్యా దృక్పథలు (పా×జు) సబ్జెక్టు అత్యంత కీలకమని ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, ఎస్ అండ్ ఎస్ దిగ్గజం దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాలలోని ప్రతిభ అకాడమీలో నిర్వహించిన డీఎస్సీ ఉచిత అవగాహన సదస్సుకు (డెమో) అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా విద్యార్థులు ఈ క్లాసులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలోనే సుమారు 10 వేల పోస్టులతో భారీ డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతుందని తెలిపారు. ఉద్యోగ విజేతను నిర్ణయించడంలో 'పీఐఈ' సబ్జెక్టు కీలక పాత్ర పోషిస్తుందని, అభ్యర్థులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని దిశానిర్దేశం చేశారు.

**నిరంతర పరీక్షలే మా విజయ రహస్యం: ప్రతిభ అకాడమీ డైరెక్టర్ ఉషారాణి**

నిరంతర పరీక్షలే మా విజయ రహస్యమని ప్రతిభ అకాడమీ డైరెక్టర్ ఉషారాణి అన్నారు. రాష్ట్రస్థాయి నిపుణులైన ఫ్యాకల్టీతో బోధన అందించడం, నిరంతరం గ్రాండ్ టెస్టులు నిర్వహించడం ద్వారానే ఇప్పటివరకు తమ సంస్థ నుండి 270 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వివరించారు. ఈ నెల 17వ తేదీ నుంచి నూతన బ్యాచ్‌లు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గాప్రసాద్ ఘనంగా సన్మానించారు.

## నేడు టిడ్కో లబ్దిదారులకు గృహాల అప్పగింత

**ఎన్‌టీఆర్ కాలనీలో 239, 240, 241 బ్లాకుల్లో 144 గృహాలు సిద్ధం -నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ వెల్లడి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**

జగన్నాథగట్టుపై ఉన్న ఎన్‌టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను లబ్దిదారులకు మంగళవారం అప్పగించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆయన ఎన్‌టీఆర్ కాలనీలోని టిడ్కో గృహాల్లో పూర్తయిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన పేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌టీఆర్ కాలనీలో మొత్తం 976 టిడ్కో గృహాలు అప్పగించాల్సి ఉండగా, తొలి దశలో ఇప్పటికే 187 గృహాలను లబ్దిదారులకు అందించామని చెప్పారు. ప్రస్తుతం 239, 240, 241 బ్లాకుల్లోని 144 గృహాలను అప్పగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు.మంగళవారం జరిగే గృహాల అప్పగింత కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా లబ్దిదారులకు గృహాలు అందజేయనున్నట్లు తెలిపారు.టిడ్కో గృహాల నిర్మాణాలు అత్యుత్తమ నాణ్యతతో, ఆధునిక సాంకేతికతతో చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు. రవాణా సౌకర్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు ఇప్పటికే కల్పించామని తెలిపారు. లబ్దిదారులు వెంటనే నివాసం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన గృహాలను కూడా పనులు పూర్తయ్యే క్రమంలో దశలవారీగా అప్పగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 72 ఫిర్యాదులు స్వీకరణ -- డిఐజి విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ హామీ ఇచ్చారు.

కర్నూలు నగరంలోని కొత్తపేటలో కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 72 ఫిర్యాదులు స్వీకరించారు.

ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన డిఐజి విక్రాంత్ పాటిల్ వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులకు త్వరితగతిన విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ రోజు వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యమైనవి :

ఆదోని ఎన్జీవో కాలనీకి చెందిన నాగరాజు -- హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన కొరటాని శివ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.4 లక్షలు తీసుకొని జాబ్ ఆఫర్ లెటర్స్ ఇచ్చి మోసం చేశాడని ఫిర్యాదు చేశారు.కర్నూల్ సీ. క్యాంప్‌కు చెందిన భరత్ -- మామిదలపాడు సమీపంలో ప్లాట్లు ఇప్పిస్తామని నరసింహులు అనే వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడని ఫిర్యాదు చేశారు.కర్నూలు ప్రకాష్ నగర్‌కు చెందిన మహిమ కుమార్ బెంగళూరులోని బజ్వార్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని ఆన్‌లైన్ ద్వారా పరిచయం చేసి రూ.2,80,000 తీసుకొని మోసం చేశారని ఫిర్యాదు చేశారు.కర్నూలు మించన్ బజార్‌కు చెందిన నాగార్జున -- ఫేస్‌బుక్ వీడియోల ద్వారా రాచైల్డ్ ప్రొడక్షన్ కంపెనీలో ఇన్వెస్ట్ చేస్తే వారం రోజుల్లో డబ్బులు డబుల్ అవుతాయని నమ్మించి రూ.18,500 తీసుకొని మోసం చేశారని, అది ఫ్రాడ్ ఇన్వెస్ట్‌మెంట్ అని తెలిసిందని డబ్బులు రికవరీ చేయాలని కోరారు.

ఆస్పరి మండలం నగరూరు గ్రామానికి చెందిన రంగారెడ్డి -- కర్నూలు ఉల్చాల రోడ్డులోని భ్రమరాంబ లేఔట్‌లో తన స్థలంలో గుడిసె వేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా డిఐజి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టపరంగా విచారణ చేసి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించడమే లక్ష్యం

**హెల్మెట్ ధారణతోనే ప్రాణరక్షణ సాధ్యం**

**డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**జనవరి 1 నుంచి 31 వరకు 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు**

**హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్న డిఐజి, జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**
రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, మరణాల రేటును నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు.

37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజులపాటు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం కర్నూలు జిల్లా కేంద్రంలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని కర్నూలు రవాణా శాఖ, కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు చేపట్టారు.

**కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ర్యాలీ**

కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెల్మెట్ అవగాహన ర్యాలీని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీమతి శాంత కుమారి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్, కలెక్టరేట్ మీదుగా సీ క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఐజి, జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మీడియాతో మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31 వరకు 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ రోజు కర్నూలు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

హెల్మెట్ ధారణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు.

నో హెల్మెట్ -- నో పెట్రోల్ విధానంపై పెట్రోల్ బంకుల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు మరణాలు ద్విచక్ర వాహనదారులవేనని పేర్కొన్నారు.

హెల్మెట్ ధరించడం ద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చన్నారు.

జరిమానాల భయంతో కాకుండా, వ్యక్తిగత భద్రత, కుటుంబ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని హెల్మెట్‌ను బాధ్యతగా ధరించాలని సూచించారు.

ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తన భద్రతను తానే కాపాడుకోవాలన్నారు.





# పి.జి.ఆర్.ఎస్ అర్జీలను నాణ్యతతో, గడువులోపు పరిష్కరించాలి

## గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి ఆదేశం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 12)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతిపత్రాలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్ణీత



గడువులోపు చర్యలు పూర్తి చేయాలని సూచించారు. అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 353



అర్జీలు అందగా, అందులో రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించిన 215 అర్జీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కబ్జాకోరుల నుంచి మాభూమిని కాపాడండి


**నివేదిక పంపని ఉప తహసిల్దార్ పై చర్యలు చేపట్టండి -బాధితుడు శ్రీరాములు నాయుడు డిమాండ్**

**అధికారులు స్పందించకుంటే ఆత్మహత్య శరణ్యం**

**అనంతపురం ప్రతినిధి, జనవరి 12, (రిపబ్లిక్ న్యూస్):**
1970లో ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని కొంతమంది ఆక్రమార్కులు అన్యాక్రాంతంగా కబ్జా చేశారు. పేద కుటుంబానికి చెందిన భూమిని ఎట్టకేలకు కాజేశారు. ఆ కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న భూమిని కుట్రపల్లి కాజేసీ దౌర్జన్యంగా లాక్కొన్నారు. అసలే ఆ కుటుంబం
ఆ భూమి మీద జీవనోపాధి పొందుతూ వచ్చారు. ఇది జీర్ణించుకోలేని కొందరు అక్రమార్కులు ఆ కుటుంబం పై పెత్తనం చెలాయించే లాగేసుకున్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఆ కుటుంబానికి జీవనోపాధి కరువైంది. బ్రతుకు జీవుడా అంటూ ఆ భూమిని నమ్ముకొని బ్రతుకుతున్న వారికి నిరాశ మిగిలింది. మండల తాసిల్దార్ రెవిన్యూ అధికారుల చుట్టూ చెప్పులరిగేల ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అసలే ఆ కుటుంబ యజమాని వయసు పైబడడంతో తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగలేక పోతున్నారు. అయితే ఉప తహసిల్దార్ ప్రకాష్ రావ్ రెండు సంవత్సరాలు హక్కుదారులను వేధిస్తూ డబ్బులు డిమాండ్ చేశాడు. భూమి హక్కుదారులు
పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వని పక్షాన ఉప తహసిల్దార్ ప్రకాష్ రావు కక్షగట్టి వేధిస్తున్నాడు. ఈ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య శరణ్యమని ఆ కుటుంబం వాపోతున్నారు.

**కొంతమంది కబ్జాకోరులు మా భూమి ఆక్రమించారు**

ఈ సందర్భంగా శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ నా తండ్రి నుంచి వారసత్వంగా తమకు భూమి సంక్రమించిందన్నారు. అందులో భాగంగా
నార్పల మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన ఎస్



**ఉప తహసిల్దార్ తమకు ఇబ్బందులు గురి చేస్తూ ఆర్డిఓకు రిపోర్టులు పంపలేదని తెలుపుతున్న బాధితుడు శ్రీరాములు నాయుడు**

లక్ష్మన్న (లేట్) తండ్రి ఎస్ పాపయ్య (లేట్) పేరుమీద గూగూడు పొలం సర్వేనెంబర్ 266/1 ఏ లో 1970లో 5 ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఆ తరువాత ఏళ్ల తరబడి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందామని, ఆ భూమిపై కన్నుబడిన కొంతమంది కబ్జాకోరులు ఎలాగైనా ఆ భూమిని దక్కించుకోవాలనే దురుద్దేశంతో ఆ భూమి ఆక్రమించారన్నారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆ భూమిని కాజేసిన వారిపై హక్కుదారులుగా ఆర్డీవో కోర్టులో కేసు వేశామన్నారు. ఈ కేసు సంబంధించిన పూర్వపరాలను సదరు ఆర్డిఓ గారికి ఒక నివేదిక అందజేయాలని నార్పల మండల తాసిల్దార్ వారిని కోరగా..తాసిల్దార్ ఉప తాసిల్దారుకు రిపోర్టును పంపమని ఆదేశించారన్నారు. రెండు సంవత్సరాల క్రితం నివేదిక తయారు చేసి పంపాల్సిన ఉపదాసిల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హక్కుదారులకు ఉప తాసిల్దార్
అనేక ఇబ్బందులకు గురిచేస్తూ... మానసికంగా వేధిస్తున్నాడన్నారు ఎకరాకు 50 వేల చొప్పున 5 ఎకరాలకు రెండు లక్షల 50 వేల రూపాయల నోటు బ్యాండ్ చేసినట్లు తెలిపారు. ఈ వేధింపులకు తాళలేక ఆత్మహత్య శరణ్యమని బాధితుడు శ్రీరాములు నాయుడు వాపోతున్నాడు. అడిగిన మొత్తాన్ని ఇవ్వకుంటే
తమ భూమిని రికార్డుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నాడు అన్నారు. దాదాపు నాలుగు సార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించుకున్నామని తెలిపారు. అయితే ఉప తాసిల్దార్ దగ్గరకు వెళ్లి అడగగా... గ్రీవెన్స్ సమయం దాదాపు 70 రోజులు ఉంటుందని అయితే 69 రోజు వచ్చావని... ఇంకా ఒకరోజు ఉందని అవమానకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ ఉపతాసిల్దార్ మానసిక శోభకు గురి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ ఐ తయారుచేసి ఉప తాసిల్దార్ కు ఇచ్చిన రిపోర్టును ... హక్కుదారులకు ఇవ్వకుండా డబ్బులు కోసమే తమను వేధిస్తున్నాడని తెలిపారు. అందులో భాగంగా గత తాసిల్దార్ గారికి ఆర్డిఓ
స్వయాన ఉప తాసిల్దార్ వారికి ఫోన్ చేసి ఆ భూమికి సంబంధించిన రిపోర్టులను పంపమని చెప్పిన ఏమాత్రం స్పందించలేదన్నారు. కొద్దిరోజుల క్రితం మండల తాసిల్దార్ కార్యాలయానికి నూతన తహసిల్దార్ నియమితు లయ్యారని తెలిపారు. కనీసం ఇప్పుడైనా తాసిల్దార్ వారు సహకరించి ఆర్డీవో అడిగిన రిపోర్టును ఉప తాసిల్దార్ అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉప తహసిల్దార్ క్రమశిక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 12 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండా మరి సమీపంలో గల విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయాన్నే ప్రధానార్చకుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకము అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన పక్షులకు ఆలయ నిర్మాణకర్త మనోహర్ ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. కాగా ఎప్పటిలాగే ఆలయంలో విద్యుత్ సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారి సమస్య తీర్చాలని వారు కోరుతున్నారు.

**కల్తీ ఆహారం తో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న**

# హెూటల్ పై చర్యలు తీసుకోవాలి.




**.ఎమ్మిగనూరు, జనవరి, 12,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలో ఉన్నటువంటి కొన్ని హెూటల్లో కల్తీ ఆహారం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలు బలిగొంటున్నారు యువజన సంఘాల నాయకులు చిన్ని ప్రసాద్, లక్ష్మణ్ సోమవారం జిల్లా ఉన్నత అధికారులకు విన్నవించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో రెస్టారెంట్లు ,వెజ్ నాన్వెజ్ పేరుతో కల్తీ ఆహారం తయారు చేస్తూ నానా రకాల చికెన్ బిర్యానీలు పేరుతో కల్తీకారం వేస్తూ కల్తీ ఆయిల్ వేస్తూ, టెస్టింగ్ సాల్ట్ వేస్తూ అలాగే బాసుమతి బియ్యంలో కి స్టోర్ బియ్యం కలుపు వడుతున్నారు అలాగే మూడు రోజులగా ఫ్రిజ్లో పెట్టిన చికెన్ మాంసాన్ని వండుతూ ప్రజల ఆరోగ్యల పై చలగాటమాడుతున్నారు,దీనికి తోడు కల్తీ మసాలా ఫుడ్ కెమికల్ వేసిన వాటర్ వేయడం వలన అల్సర్, లివర్ పేగులు సంబంధిత వ్యాధులు బారిన పడి ప్రాణాలు పోతున్నాయి, దానికి తోడు ప్రజల నుండి అధికంగా అమ్ముతున్నారు కావున వీటి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.లేని యెడల ఉద్యమలు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము,నాని,చార్లెస్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ దస్తగిరయ్య స్వామి ఉరుసులో ఎమ్మెల్యే





**ఎమ్మిగనూరు, జనవరి, 12,(రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గంలోని గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దస్తగిరియ్యా స్వామి ఉరుసులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, క్రీడాకారులను అభినందించారు. శ్రీ దస్తగిరియ్యా స్వామి కృపతో గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, ఐక్యతతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బుట్టా శివనీలకంఠ జన్మదిన వేడుకలు



**ఎమ్మిగనూరు, జనవరి, 12(,రిపబ్లిక్ న్యూస్):**
కర్నూల్ పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ సేవా భావంతో సేవకే అంకితమై,విద్య--వైద్య రంగాలకు విశేష ప్రాధాన్యతనిస్తూ,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నబుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్ట శివ నీలకంఠ కి ఆత్మీయ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మధుబాబు మాట్లాడుతూ సమాజ సేవలో మీ నిబద్ధత, మీ నాయకత్వం మరెందరికో ఆదర్శంగా నిలవాలని,మీ ఆశయాలు మరింత విస్తరించి ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.మీ జీవితం ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో పాల శ్రీనివాసరెడ్డి,కోటకొండ నరసింహులు, కోరిశెట్టి విశ్వనాథ్, విశ్వనాథ్ రమేష్, చేనేత మల్లి, మాజీ కౌన్సిలర్ మధుబాబు, మహబూబు బెగ్, బోయ రాజు, బోడ బండ రవి,సయ్యద్ చాంద్, ఇబ్రహీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించండి

## డిఆర్ఓ మలోలా






**అనంతపురం ఎడ్యుకేషన్, జనవరి 12,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఈనెల 21 నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఇంటర్ పరీక్షలను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల ఆదేశించారు. సోమవారం రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో డిఆర్ఓ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రక్రియ విజయంతో మొదటకు ఆయా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్ల కొరకు ముందస్తు చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ నెల 21న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ 23 న ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటాయని తెలిపారు. 20 పరీక్ష కేంద్రాలలో ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 27 నుండి ఫిబ్రవరి 10 వరకు 15 రోజులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆదివారాలలో

కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. అలాగే 83 పరీక్ష కేంద్రాలలో జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుండి 10 వరకు పది రోజులు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఆదివారాలలో కూడా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని జిల్లావ్యాప్తంగా 9900 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే 64 థియరీ పరీక్షలు కేంద్రాలలో 48 146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఈ తీరి పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని 64 పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా డిఆర్ఓ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రమునకు అరగంట ముందే చేరుకోవాల్సి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆయా కేంద్రాలలో ప్రథమ చికిత్స వివరాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునే విధంగా ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఆయా పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు తగినంత గాలి నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాలు తదితర వంటివి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కార్మిక శాఖ ద్వారా పరీక్ష జరిగే రోజులలో జిరాక్స్ సెంటర్ లను మూసివేసే విధంగా ఉప కమీషనర్ కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జనవరి 27 నుండి ఫిబ్రవరి 10 వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలు, థియరీ పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించాలని పరీక్షలు సజావుగా నిర్వహించుటకు పోలీసు రెవెన్యూ ఇంటర్ విద్యా, పోస్టల్ కార్మిక, ఐ అండ్ పి ఆర్ తదితర శాఖ ల అధికారులు సమన్వయ సహకారాలతో పరీక్షల నిర్వహణ పకడ్బందీగా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వెంకటరమణ నాయక్, వృత్తి విద్యాశాఖ అధికారి గురువయ్య పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీమతి నాగరత్నమ్మ , కృష్ణమూర్తి వెంకటస్వామి వైద్య ఆరోగ్య కార్మిక పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు భారత్ వికాస్ పరిషత్ ఒక వరం

**పోయిన జీవితాన్ని తిరిగి ఇస్తోందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కృత్రిమ అవయవాల పంపిణీ**

**పాల్గొన్న టిడిపి నాయకులు, బీవీపీ ప్రతినిధులు**



**అనంతపురం సంక్షేమం, జనవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** వికలాంగులకు భారత్ వికాస్ పరిషత్ సంస్థ ఒక వరం లాంటిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జడ్పీ ఎదురుగా ఉన్న శ్రీ సాయి ఫంక్షన్ హాల్లో వికలాంగులకు కృత్రిమ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ బల్లా పల్లవి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గుడిపూటి నారాయణస్వామి, భారత వికాస్ పరిషత్ ప్రతినిధులు రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో పలు వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందజేశారు. ఎమ్మెల్యే వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, పోలియో, షుగర్ కారణంగా దివ్యాంగులు అయిన వారు చాలా ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఇలాంటి వారికి తిరిగి కొత్త జీవితం ఇచ్చేందుకు భారత్ వికాస్ పరిషత్ ఎంతోగానే కృషి చేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వారు కేంద్రాలు నడుపుతూ కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్ళు, వినికిడి యంత్రాలు వంటివి ఉచితంగా పంపిణీ చేస్తూ సేవ చేస్తోందన్నారు. వేలాది మందికి సహాయం చేస్తూ.. భారతదేశంలో వికలాంగులకు సేవ చేసే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థలలో ఒకటిగా నిలుస్తోందన్నారు. ఈ సంస్థ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వికలాంగులకు అండగా నిలబడినందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సరిపూటి సూర్యనారాయణ, నాగన్న, భారత వికాస్ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవుకు నూతన ఎస్సైగా అశోక్ బాధ్యతలు స్వీకరణ



**అవుకు జనవరి 12 రిపబ్లిక్ (న్యూస్)** అవుకు పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా జి.అశోక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా ప్రస్తుతం అవుకు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై రాజారెడ్డిని నంద్యాల 3 టౌన్‌కు బదిలీ చేయగా, కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జీ అశోక్‌ను అవుకు పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా నియమించారు.ఈ సందర్భంగా ఎస్సై జి అశోక్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అవుకు పరిధిలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేస్తూ, ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు ప్రజల సహకారంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి






**కల్లూరు ప్రతినిధి, జనవరి 11, ( రిపబ్లిక్ న్యూస్)** కాటసాని రాంభూపాల్ రెడ్డి సోమవారం రోజున మాట్లాడుతూ.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కమీటిలను ఏర్పాటు చేయాలి అని తెలిపారు.

దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలి, పార్టీ నాయకులు ఉత్సాహం తో పని చేయాలి భాగస్వామ్యం కావాలి అన్నారు.కర్నూలు టౌన్ లో పాణ్యం వార్డులో కమీటిలను ఏర్పాటు చేస్తాం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై సీమ వాసులు స్పందించాలి.

సీమ కు రావాల్సిన 44 క్యూసెక్కుల నీటిని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించాలి సంకల్పం చేశారు.

వరద నీటిని సీమ కు తరలించేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభం చేశారు.హంద్రీనీవా గాలేరు వంటివి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చారు,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై తాము ఖండిస్తున్నాం అన్నారు.కూటమి ప్రభుత్వంలో గుండేవుల రిజర్వాయర్ ను పూర్తి చేసుకోవాలని డిమాండ్ చేస్తాం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు దృష్టికి ఎందుకు తీసుకొని రావడం లేదు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా గుండ్రేవుల పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.గుండ్రేవుల రిజర్వాయర్ పై కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా పర్యటించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తాం.మన సీమ కు కర్నూలు జిల్లా సాగు త్రాగు నీరు కోసం పోరాటం చేస్తాం.

శ్రీశైలం జలాశయంలో డెడ్ స్టోరేజ్ ఉన్న తెలంగాణ ప్రభుత్వం నీటి తరలిస్తుంది.దీనిని పైఅబశ్రీశ్రీతమ పోరాటం చేయాల్సిన అబశ్రీశ్రీసమయం వస్తుంది.సాగు నీటి ప్రాజెక్టుల పై ఒక్కసారిగా చర్చించి కలిసి పోరాటం చేస్తాం.వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) చల్లా మధుసూదన్ రెడ్డి , కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్తలు సాయి ప్రసాద్ రెడ్డి , కంగాటి శ్రీదేవి, బుట్టా రేణుక,ఎమ్మెల్సీ మధుసూదన్ ,మరియు రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్

**సేవలు అమోఘం -మిల్క్ బ్యాంక్ కు ఫీడింగ్ బాటిల్స్ దానం**

**దాత మెడికల్ రెప్ కొత్తచెరువు చంద్రశేఖర్**



**అనంతపురం వైద్యం, జనవరి 12,(రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలు అమోఘమని శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలానికి చెందిన మెడికల్ రెప్ చంద్రశేఖర్ కొనియాడారు. అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి తన వంతు సాయంగా 300 ఫీడింగ్ బాటిళ్లను సోమవారం ఆయన అందజేశారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ గురించి తాను పత్రికల్లో అనేక కథనాలు చదివానని, ఇక్కడి మదర్స్ బ్యాంక్ ప్రారంభించిన అనతికాలంలోనే వస్తున్న స్పందన తనను కదిలించిందన్నారు. తనవంతు సాయంగా ఏదో విధంగా సాయపడాలని భావించానని, తనకొచ్చిన ఆలోచనను ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత దృష్టికి తెచ్చి.. ఏ విధంగా సహాయ పడగలనని అడిగితే...మిల్క్ బ్యాంక్ కు ఫీడింగ్ బాటిళ్లు కావాల్సి ఉందని చెప్పారని, తనకు ఈ అవకాశం ఇచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత కు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. పాలు లేని తల్లుల ఆవేదనను, పాల కోసం ఏడ్చే పసికందుల ఉదంతాలు ఎన్నో చూసానని, ఎంతో మంది మాతృమూర్తులు తమ బిడ్డలకు ఇచ్చి మిగిలిన పాలను మిల్క్ బ్యాంక్ కు ఇవ్వడం తనను ఆకర్షించిందని, అందుకే తనవంతుగా ఇలా బాటిళ్లు ఇవ్వాలని ముందుకు వచ్చినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఇక ముందు కూడా ఏ అవసరమొచ్చినా తాను సహాయ పడతానని ఆయన అన్నారు. దాత చంద్రశేఖర్ ను ఆర్.ఎం.ఓ హేమలత అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు బోయ సుకన్య, మానస, సిబ్బంది సాయి, కేశవర్ధన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి: సిరికొండ ఎస్సై పూజ.



**సిరికొండ 12 జనవరి (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో ద్విచక్ర వాహనదారులతో ర్యాలీ నిర్వహించిన సిరికొండ ఎస్సై పూజ. ఈ కార్యక్రమంలో సిరికొండ ఎస్సై పూజ మాట్లాడుతూ సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ద్విచక్రం వాడుతున్న వాహనదారులందరూ కూడా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి, ప్రతి ద్విచక్ర వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆమె అన్నారు. హెల్మెట్ వాడడం వలన ప్రాణ నష్టం జరగకుండా మనలను మన కుటుంబాన్ని ప్రాణ నష్టం నుండి కాపాడుకోవచ్చునని అవగాహన కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ప్రతి ద్విచక్ర వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవడం వలన మన కుటుంబం పై ఆర్థిక ప్రభావం పడకుండా ఉంటుందని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ గ్రామపంచాయతీ నుండి పెట్రోల్ పంపు వరకు ద్విచక్ర వాహనదారులతో హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంలో సిరికొండ మండలంకు సంబంధించిన అన్ని గ్రామాల గ్రామ సర్పంచులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పెన్నిధి నా అంతిమ లక్ష్యం

**-తుడుం అశోక్.**



**అందోల్ జనవరి 12(రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డ్ కౌన్సిలర్ భరిలో ఊరు బాగుకోసం తన భవిష్యత్తు ప్రజలకు అంకితం చేస్తానని ఒక శ్రీమంతుడిలా వస్తున్నానని ఆయన అన్నారు.

నా ఊరే నాకు బలం ప్రజలే నాకు బలగమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల పైన ఉన్న నమ్మకమే నన్ను నా ఊరు గ్రామం బాగుండాలని ఉద్దేశంతో మీ ముందుకు వచ్చి మన వాడు అభివృద్ధికై మీ ముందుంటానని తుడుం అశోక్ అన్నారు. ఈసారి మున్సిపల్ ఎలక్షన్లో ఐదో వార్డ్ కౌన్సిలర్ బరిలో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మంచి చెడు కష్టసుఖాలలో ముందుండి ప్రజాసేవకై నా జీవితాన్నే అంకితం చేస్తానని ఆయన అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా స్పందిస్తూ ఎన్నికల కోసమే కాదు నా ప్రజల కోసమే వస్తున్నా అని , అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ఒక శ్రీమంతుడు లా వస్తున్న ఆశీర్వదించండి అని తుడుం అశోక్ అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**అనంతపురం సంక్షేమం, జనవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మొత్తం రూ. 6,92,020 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో, సోమవారం అనంతపురం పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ఎంపిక చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బుక్కరాయసంద్రం మండలానికి చెందిన ఎర్రి నాగప్ప హృదయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన ఎర్ర స్వామికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.61,441 ఆర్థిక సహాయం అందించారు. గుంతకల్లు పట్టణానికి చెందిన దేవేంద్ర ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవాల్సిన పరిస్థితిలో ఉండగా, సీఎం సహాయ నిధి కింద రూ. 3,91,197 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తాడిపత్రి పట్టణానికి చెందిన చంద్ర అనారోగ్య కారణంగా మృతి చెందగా, వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1,64,280 ఆర్థిక సహాయం అందించారు. సింగనమల మండలానికి చెందిన కృష్ణారెడ్డి అనుకోని ప్రమాదంలో స్నేక్ బైట్ కు గురై, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరులో చికిత్స పొందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.75,102ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, అలాగే ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకి తమకు అండగా నిలిచినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పేదలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

# కోరుట్ల వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు భాగంగా తిరుప్పావై సేవ





**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో కల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం తిరుప్పావై సేవ అనంతరం వసంతోత్సవం ఉత్సవ మూర్తులకు పసుపు, గంధం తో అభిషేకం కార్యక్రమం పూజారి బీర్ణంది నర్సింహా చారి వైదిక నిర్వహణలో వైభవంగా జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలివేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ మరియు ఇ ఓ ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, ఆండాళ్ గోష్ఠి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ప్రేశీడ్లి క్రికెట్ టోర్నమెంట్ రామాజీపేటలో..



**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

మకర సంక్రాంతి పండగ సందార్భశీగా జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలో రామాజీపేట గ్రామంలో యువత అందరూ కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ పరిధిలో నిర్వహించడానికి ముందుకు రాగా వారి క్రికెట్ టోర్నమెంట్ కొరకు ప్రతి జట్టు సభ్యునికి క్రికెట్ జెర్సీలను గ్రామంలోని క్రీడలు అంటే ఉత్సాహం ఉన్న యువజన నాయకులు నాలుగు టీంలకు గాను ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, దుగ్యాల లక్ష్మీపతి రావు, పెండెల నరేష్, బోయిని నరేందర్ లు ముందుకు రాగా క్రీడా సామాగ్రి కొరకు దీకొండ విష్ణువర్ధన్ రావు, గొల్లపల్లి మనోహర్, సుకుమార్ రెడ్డి, ద్యాగ నాగరాజు,ఎట్టం చిన్నయ్య , ఆకుల సత్యం, విజయ్,ఉంగరాల రాజేష్,గ్రామ కార్యదర్శి మహేష్ చేయుతనిచ్చారు.ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ను గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్,ఉపసర్పంచ్ సుదీర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు గ్రామ యువజన నాయకులు, క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు ప్రారంభించిన అనంతరం గ్రామంలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపటం శుభ పరిణామం అని అన్నారు క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఆటల పోటీలో ఎంతో దోహదపడతాయని అన్నారు క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు టోర్నమెంట్ బహుమతుల కొరకు పదివేల రూపాయలను అందించారు ఉపసర్పంచ్ సుదీర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలలో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో ఉండి కుటుంబాలతో సంతోషంగా గడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతగల ద్యాగ నాగరాజు ,యాచమనేని శ్రీనివాసరావు సీనియర్ ఆటగాళ్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 19 నుంచి 31 వరకూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

## అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయం

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయమని పశుసంవర్ధకశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టరు, కరపత్రాలను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు, గో జాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, ఆశిల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధక రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు పశు పోషణపై ఆధారపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1.08 కోట్ల ఆవులు, గేదెలు, 2.31 కోట్ల గొర్రెలు, మేకలు, 10.78 కోట్ల కోళ్లు ఉన్నట్లు తెలిపారు. గతేడాది 13,257 గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశుఆరోగ్య శిబిరాల్లో 10.48 లక్షల పశువులకు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ టి దామోదరనాయుడు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిగోపాల్, అసిస్టెంట్ సర్జన్ మురళీమోహన్ తదితరులు పాల్గన్నారు.

# జగిత్యాల ప్రజావాణిలో ప్రజా సమస్యలపై 36 వినతి పత్రాలు

## -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ కలెక్టర్ ఆడిటోరియం లో నిర్వహించిన ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ ఆర్డిఓ లతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని



అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వివరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి దారి చూపాలని అన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో




36 వినతిపత్రాలు వచ్చాయని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్ గౌడ్ దివాకర్ రెడ్డి శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తాసిల్దార్లు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ పట్టణంలో వివేకానంద విగ్రహానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు...

## -బిజేపీ పట్టణశాఖ అధ్యక్షులు కురుమ మల్ల రెడ్డి పట్టణ బిజెపి నాయకులు

**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

స్వామి వివేకానంద 133వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల్ జిల్లా రాయికల్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయనని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కోరడం జరిగింది



ఇట్టి కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు అల్లె నర్సయ్య జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ సామల సతీష్, సింగని సతీష్, తోకల శంకర్, బోగ రాము, ఆడెపు రాజీవ్, పుర్రె శ్రీధర్, సింగు నరేష్, వాసం నర్సయ్య, తోపారపు ఆశాలు, దాసరి సంతోష్ మచ్చ శంకర్, గడ్డం పెద్దమల్లయ్య, దూలూరి రెడ్డి, శ్రీగద్దె సుమన్, గడ్డం చిన్నమల్లయ్య, బైరి సంతోష్ దేవనపల్లి గణేష్, అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ కట్కం కిషోర్. పాల్గొనడం జరిగింది.



# సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

**పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్**

**అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం**

**మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ**

హైదరాబాద్,**జనవరి 12( రిపబ్లిక్ న్యూస్):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ



ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్గ ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో యువతకు గాలం

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి -అప్రమత్తంగా ఉండాలని సిఐడి హెచ్చరికలు

అమరావతి**జనవరి 12( రిపబ్లిక్ న్యూస్):**విదేశీ ఉద్యోగ ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రిక్రూట్‌మెంట్ ఏజెంట్లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సిఐడి పేర్కొంది. మంగళగిరి సిఐడి ప్రధాన కార్యాలయంలో సిఐడి ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా సోమవారం మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో ఉద్యోగాలతోపాటు భారీ వేతనాలు ఇప్పిస్తామంటూ కొందరు సైబర్ నేరస్తులు యువతను మోసం చేస్తున్నారన్నారు. మయన్మార్, మలేషియా, బ్యాంకాక్, థాయిలాండ్ వంటి దేశాలకు ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లి హింసిస్తున్నారన్నారు. ముఠాలన్నీ ఆర్గనైజ్డ్ క్రైమ్‌ను సిండికేట్‌గా నడుపుతున్నారన్నారు. కేంద్ర విదేశాంగశాఖ



సమన్వయంతో 22 మంది బాధితులను రెస్క్యూ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొందరు ఏజెంట్లుగా మారి సైబర్ నేరగాళ్లకు వీళ్లని అప్పగిస్తున్నారని, విదేశాల్లో ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లిన వారిని డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కోసం ఉపయోగిస్తున్నారన్నారు. మూడు దేశాల నుంచి మన దేశస్తులు 1,586 మందిని తీసుకురాగా, అందులో మన రాష్ట్రానికి చెందిన వారు 122 మంది ఉన్నారని తెలిపారు. ఎవరైనా బాధితులుంటే నిర్భయంగా పోలీసులకు, లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమకు విమాన టికెట్లు, వసతి కల్పిస్తామని చెప్పి నిర్మానుష్య ప్రాంతాల్లోకి తీసుకెళ్లి బంధించారని, జీతాలు కూడా ఇవ్వకుండా చిత్ర హింసలకు గురిచేశారని వాపోయారు.

# కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు

## బీజేపీ కనుసన్నల్లో దుర్మార్గం అంతా సాగుతోంది -మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్,**జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం-నల్లమల సాగర్‌పై తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్

రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తేలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎ÷-లాట్ల దందా తప్ప మరొకటి తెలియదని విమర్శించారు.

---------------

# మునిసిపల్ అధికారుల బాధ్యత రాహిత్యము వల్ల

# 16 మంది బదిలీ కాగా 8 మంది జైలు పాలయ్యారు



**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రం ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మునిసిపల్ అధికారులపై విరుచుకుపడ్డాడు మున్సిపల అధికారులు పూర్తిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారుఐదేళ్ల లో 16 మంది కమిషనర్లు మారడం..ఎనిమిది మంది జైలు పాలు కావడం.. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు భారత దేశంలోనే జరిగిన సందర్భం లేదురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పాలన అధికారుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరంజగిత్యాలలో నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా చేపట్టడం మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన వారిపై చట్ట పరంగాచర్యలుతీసుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదుఅనుమతులకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాల పై చర్యలు చేపట్టడం మునిసిపల్ అధికారుల బాధ్యతనా.. కాదా..మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టేందుకు కోర్టు మున్సిపల్ అధికారులకు సూచించినా చర్యలు లేవుసెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందిఅక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులకు ఉందా లేదా..అక్టోబర్ 14న కలెక్టర్ కు లేఖా రాయడంతో29 నవంబర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారుజిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన..అనుమతులకు భిన్నంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు వాటి పైచర్యలు తీసుకోవడం లేదు.సీ ఏం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా మార్పు రాకపోవడంతో అధికారుల బాధ్యతరాహిత్యం ప్రభావం ప్రభుత్వం పై పడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ కింద జగిత్యాల పట్టణానికి నిధులు మంజూరు చేసిందిఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్ళే 60 ఫీట్ల రోడ్డుకు కనీసం 60 మార్కింగ్ కూడా ఇవ్వలేదుధర్మ సముద్రం నుండి వచ్చే నీరు ఓవర్ఫ్లో అయి చింతకుంట కు చేరుతుంది.వంతెన నిర్మాణం చేస్తే మినహా రోడ్డు నిలిచే పరిస్థితి లేదు మున్సిపల్ అధికారులు 3.60 కోట్లు బీటీ రోడ్డు వేస్తున్నట్లు అంచనా రూపొందించడం ఆశ్చర్యం కలిగిస్తుందిఅధికారులు సి సి రోడ్డు వేసే చోట.. బీ టి రోడ్డు వేస్తున్నారు.. బీ టి రోడ్డు వేసే చోట సీ సీ రోడ్డు వేస్తున్నారుమున్సిపల్ నోడల్ ఏజెన్సీ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకోవాలి.ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు లో నడి రోడ్డు పై నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారులకు కళ్ళు కనపడుతలేవా...దీనికి టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యులు.. కాదా అని నిలదీశారుజగిత్యాల లో అభివృద్ధి పనులకు గతంలో ఐ డి ఎఫ్ సి నుండి, టీయు ఐ డి ఎఫ్ సి నుండి నిధులు మంజూరయ్యాయి.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జగిత్యాల పట్టణానికి నగర బాట లో నిధులు ఇచ్చారుప్రభుత్వం సాధారణ నిధులతో చేపట్టేందుకు వీలు లేని పనుల కోసం స్పెషల్ గ్రాంట్ మంజూరు చేస్తుంది.ప్రభుత్వానికి గుర్తింపు తీసుకొచే పనులను కలెక్టర్ దృష్టి సారించి,పరిశీలించాలి.ఎల్ ఎల్ గార్డెన్ - గుట్ట రాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే రోడ్డునిజామాబాద్ రోడ్డుకు సమాంతరంగా వాహనదారులకు ఉపయోగ పడుతది.రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తే గుడిసెలు తొలగించుకుంటామని విన్నవిస్తే.. ఇల్లు మంజూరు చేయలేదురోడ్డు పై నిర్మాణాలు చేపడుతుంటేఅధికారులు నిద్ర పోతున్నారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు పరిశీలించి రోడ్డు ప్రాధాన్యత గుర్తించాలిఅనుమతులకు భిన్నంగా ఉన్న వాటిని తొలగించి,,60 ఫీట్ల రోడ్డు ఉపయోగంలోకి తీసుకురావాలి.16 మంది కమిషనర్లు మారిన తర్వాత కూడా కమిషనర్ బాధ్యత గా వ్యవహరించకపోతే ఎలా అని నిలదీశారు.రోడ్డు 60 ఫీట్లు ఉంటే, కనీసం 40 ఫీట్ల రోడ్డు వేయాల్సి ఉండగా సీ సీ రోడ్డు 21 ఫీట్లు వేశారు..వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదన చేయాలి. రోడ్డు నిర్మాణం కోసం స్పెషల్ గ్రాంట్ నిధులు10 కోట్లు కేటాయించాలి.జగిత్యాల పట్టణానికి యావరు రోడ్డు.. ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు ప్రధానమైనవి..అనుమతులకు భిన్నంగా నిర్మాణం చేపట్టిన వాటిని తొలగించడంతో పాటు, అధికారులకు చర్యలు తీసుకోవాలి.ఐదేళ్ల మున్సిపల్ పాలన చూసినంజెండా మార్పుగానే సరిపోదు. పాలకుల ఆలోచన విధానం మారాలినిబంధనలకు భిన్నంగా చేపట్టిన నిర్మాణాలు తొలిగించి, చర్యలు చేపట్టాలి..అని డిమాండ్ చేశారు.

# ముంగిట విరిసిన ముగ్గుల పండుగ సంక్రాంతి

## శివాజీ రైతు గోనె రెడ్డి కాపు సంఘం రాయికల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు





**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**
సంక్రాంతి పండుగ సందర్భంగా శివాజీ రైతు గోనె రెడ్డి కాపు సంఘం జగిత్యాల్ జిల్లా రాయికల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గులు వేయడం అంటే నేలను అలంకరించడం తో పాటు మన ఇంటి ఆచారాలను, సాంప్రదాయాలను గౌరవించడం అదేవిధంగా ఇంటి ముందు ముంగిట వేసిన ముగ్గు ఇంటికి కొత్త కళ తెస్తుంది.మనసుకు ప్రశాంతతను ఇస్తుందని వారు అన్నారు

ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు మరియు పిల్లలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు ఇందులో సీనియర్ విభాగంలో మొదటి బహుమతి లక్కడి లాస్య, రెండవ బహుమతి కుంబాల అనిత జూనియర్ విభాగంలో బోడగం శ్రావ్య, ఎద్దండి సృష్టిక- సహస్ర లు బహుమతులు పొందినారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఎద్దండి నివేదిక ,స్వర సప్న 'పాతూరి ప్రణవి, సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి' కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, జిల్లాల రాజిరెడ్డి, జిల్లాల గంగారెడ్డి, కుర్మ రాజేందర్ రెడ్డి, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి , ఎద్దండి రాజు రెడ్డి, లక్కడి రవీందర్ రెడ్డి, జిల్లాల సతీష్ రెడ్డి ,మోటకాడి లింగారెడ్డి, ముత్యం రాజు రెడ్డి, మరియు శివాజీ రైతు గోనె రెడ్డి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నెరవేరిన సొంత ఇంటి కల

## ఆనందోత్సవాల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.

**పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాము.**

**కాంగ్రెస్ హయాంలోనే పేదలు సంతోషంగా ఉన్నారు.**

**రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాము.**

**మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతముగా పూర్తి చేసుకోవాలి. వెంటనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**












**పొన్న 12 జనవరి (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్నా గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం జరిగినది. పేదవారు ఆత్మగౌరవంతో బ్రతకాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు పొన్న గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు షేక్. రుక్సానా- హైమద్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభోత్సం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే.గజేందర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు ఆడే గజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ నిరుపేదలు ఆత్మగౌరవంతో బ్రతకాలని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను ప్రతి గ్రామానికి ఇవ్వడం జరిగినదని, గతంలో పేదలకు డబుల్ బెడ్ రూములు ఇస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసిన గత ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పొన్న గ్రామానికి 16 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగినదని, గత పది సంవత్సరాలుగా పొన్న గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా రాలేదని,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న వేళ ఎంతో ఆనందంగా ఉందని, అలాగే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా ఇతరులు మాయ మాటలు చెప్పితే వారి మాటలు నమ్మకూడదని ఇంకా ఇల్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్సే అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు తెచ్చేది మేమే, పేదింటి కల నిజం చేసేది మేమే అని ఆయన అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగునూరే. మాధవ్ పటేల్, చౌహాన్. కిషన్ పటేల్, సిరికొండ మండలంలో ఎన్నికైన నూతన సర్పంచులకు శాలువాతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంలో నూతన సర్పంచులు బొడ్డు. దత్తు, ప్రవీణ్, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్, కళ్లెం. నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు ముస్తఫా, ఇమామ్, తోక.రాజు, షేక్. మహిముద్, కిషన్ పటేల్, సదానందం, మదర్, పొన్న గ్రామస్తులు సిందే. మాన్సింగ్, గిత్తె. మాధవ్, చంద్రకాంత్, పిస్కే. కిషన్, విట్టల్, ముబారక్,మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ సామ్రాట్ గోవర్ధన్



**అందోల్ ప్రతినిధి జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పెద్దాపూర్ గ్రామపంచాయతీ వివేకానంద విగ్రహం వద్ద ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారుసదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మనిషా బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి ఘనంగా సన్మానించారుపరిశుద్ధ కార్మికులకు ప్రత్యేక హోదా ఇచ్చి వివేకానంద విగ్రహం వద్ద శాలువాతో సన్మానించారు సదాశిపేట మండలం సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ గ్రామపంచాయతీ సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద గారి అడుగుజాడల్లో నడుస్తూ సత్ప్రవర్తన తో ముందుకెళ్లాలని కోరారు సర్పంచ్ శ్రీమతి శ్రీ మనిషా బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ సందీప్ గౌడ్ మరియు వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్ నరేందర్ హైమద్ అంజన్ కుమార్ గౌడ్ రాజు శ్రీనివాస్ చెప్పు మామ బిజెపి అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ వివేకానంద యూత్ పెద్దాపూర్ గ్రామ అధ్యక్షులు వివేకానంద యూత్ పెద్దాపురం గ్రామ అధ్యక్షులు వేణుగోపాల్ నరహరి గౌడ్ సతీష్ కుమార్ శ్రీనివాస్ మరియు ప్రకాష్ రవీందర్ గౌడ్ కృష్ణ రమేష్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు మరియు వైద్య సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు

# జోగిపేట పట్టణం లోని బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నిర్మాణం వెంటనే చేపట్టాలి



**అందోల్ ప్రతినిధి జనవరి 12(రిపబ్లిక్ న్యూస్**
గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి ఆహ్వయంలో బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ అన్ని ఆధునిక హంగులతో నిర్మాణం చేయడం కోసం నిధులను మంజూరు కావడం జరిగింది ప్రభుత్వం మారి రెండేళ్లు పూర్తి అయిన నేటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు పట్టించు కోవడం లేదు ఇప్పటికి అయిన అందొలు నియోజక వర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు స్పందించి వెంటనే బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలనీ ముస్లిం మైనార్టీ మరియు జోగిపేట ప్రజల పక్షాన కోరుతున్నాం.
ఖాజా మైనొద్దిన్ యం.డి.రఫీక్

# జగిత్యాలలో మోసాలకు పాల్పడుతున్న విజేత మాన్ పవర్ కన్సల్టెన్సీ గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్

## - దాదాపు 114 పాస్పోర్టు స్వాధీనం- డి.ఎస్.పి రఘు చందర్.







**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో మాన్ పవర్ కన్సల్టెన్సీ నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్న సారంగాపూర్ మండలం పెంబట్లకు చెందిన కాముని గంగాధర్ అనే గల్ఫ్ ఏజెంటును సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు డిఎస్పి రఘు చందర్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి రఘు చందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని విజేత మాన్ పవర్ కన్సల్టెన్సీ యజమాని కాముని గంగాధర్ తమకు గల్ఫ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక్కొక్కరి దగ్గర ఒక లక్ష 40 వేల రూపాయలు వసూలు చేసి విసిట్ వీజాతో మమ్మల్ని మూడు రోజులు బొంబాయి లో ఉంచి అటు నుండి బెహరాన్ పంపించాడు. అక్కడ పని ఉందని చెప్పి ఒక గదిలో మమ్మల్ని నిర్బంధించారు. అక్కడి నుండి వీడియో ద్వారా మా సంబంధికులకు సమాచారం చేరవేయగా ఒక్కొక్కరం దాదాపుగా రెండు నుండి మూడు లక్షల వరకు ఖర్చు పెట్టుకుని తిరిగి దేశానికి వచ్చామని గత నెల 13వ తేదీన ఆరెల్లి రవీందర్ అనే బాధితుడు ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ పై జగిత్యాల పట్టణ పోలీసులు దాడి చేసి దాదాపు 114 పాస్పోర్టును. లాప్టాప్. సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని గంగాధర్ ను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ గంగాధర్ నవీన్ అనే వ్యక్తి నుండి లీజు ప్రతిపాదికగా నడుపుతున్నాడు. చట్ట విరుద్ధంగా కన్సల్టెన్సీ లీజుకు ఇచ్చిన నవీన్ పై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మాన్ పవర్ కన్సల్టెన్సీ లైసెన్స్ రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కోరడం జరుగుతుందని తెలిపారు. చట్ట విరుద్ధంగా ఇతరుల పాస్పోర్టు తీసుకోవడం నేరం అని డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్. ఎస్సై రవి కిరణ్. పోలీస్ బృందం ఉన్నారు.

# జగిత్యాల ట్రాఫిక్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కి జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ చేతులమీదుగా మానవతా సత్కారం









**రాయికల్ పట్టణం జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో జగిత్యాల కిలగడ్డ ప్రాంతానికి చెందిన అబ్దుల్ రెహమాన్ ద్విచక్ర వాహనం పై వచ్చి పక్కన ఆగి ఉన్న ఆటో ని డి కొట్టడం తో అక్కడే స్పృహ కోల్పోవడం గమనించిన ట్రాఫిక్ నియంత్రణ డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ చంద్రశేఖర్ హేచ్ జి 799, పిఎస్ జగిత్యాల తను వెంటనే సిపిఆర్ చేసి వెంటనే 108 అత్యవసర సేవ వాహనం లో జగిత్యాల ప్రభుత్వ దవాఖాన కు తరలించినదుకు జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా మానవతా సత్కారం అందుకున్నారు, జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మరియు జగిత్యాల పోలీస్ శాఖ వారు చంద్రశేఖర్ ని అభినదించారు.

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

**జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్‌ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూభాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్‌ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ



రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి.

సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.

అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

---------

# భారత్ మాకు నిజమైన భాగస్వామి

**నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే -అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు



జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం

కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

# మకర సంక్రాంతిపైనా వివాదం

## సంక్రమణం 14ననే అంటున్న కొందరు

**తిరుమల, జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది.

మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. అదీకాక చాంద్రమానం ప్రకారం ఏడాదిలో దాదాపు అన్ని పండగలు జరుపుకుంటాం. కానీ సౌరమానం ఆధారంగా సంక్రాంతిని జరుపుకుంటాం. ఇంకా చెప్పాలంటే.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర ఘడియలనే మకర సంక్రాంతిగా అంతా పరిగణిస్తారు. ఈ ఏడాది 14వ తేదీన పవిత్ర స్నానాలు, దానధర్మాలు, సూర్య ఆరాధన చేయాలని పండితులు స్పష్టం చేస్తున్నారు.

కొన్ని సంప్రదాయ పంచాంగాలు సూర్యోదయం



ఆధారంగా నియమాలను అనుసరిస్తాయి. సూర్యుడు సాయంత్రం చాలా ఆలస్యంగా లేదా సూర్యాస్తమయం తర్వాత మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. దాంతో పండగ మరుసటి రోజు జరుపుకుంటారు. కానీ ఈ ఏడాది జనవరి 14వ తేదీ మధ్యాహ్నామే ఈ మార్పు జరుగుతుంది. దాంతో ఈ పండగ బుధవారం అంటే.. జనవరి 14వ తేదీనే జరుపుకోవాలని అంటున్నారు.

దీని ప్రకారం మకర సంక్రాంతి వేడుకలకు జనవరి 14వ తేదీగా నిర్ణయించారు. ఆరోజు మధ్యాహ్నం 3.13 గంటలకు సంక్రాంతి ముహూర్తం వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ రోజే పండగ జరుపుకోవాలని,. అంటే జనవరి 15వ తేదీ కాదన్నది సుస్పష్టం. అయితే ఇప్పటికే మకరసంక్రాంతి 15గా నిర్ణయించారు. ప్రభుత్వం కూడా అదేరోజు సెలవుగా పరిగణించింది. మకర సంక్రాంతి వేళ.. సూర్యుడు దక్షిణాయణం ముగించుకుని.. ఉత్తరాయణం దిశగా ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్య భగవానుడి ప్రయాణ మార్పు ఆశ, కాంతి, సానుకూల శక్తిని తెస్తుందని అంతా ప్రగాఢంగా విశ్వసిస్తారు.ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు సూర్యుడిని పూజిస్తారు. పేదవారికి వస్త్రాలు దానం చేస్తారు. తమిళనాడులో పొంగల్‌గా ఈ పండగను జరుపుకుంటారు. ఇది అనేక రోజుల పంట పండగా వారు భావిస్తారు.అసోంలో మాఘ్ బిహుగా జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్లో: పౌష్ పర్బన్ అని ఈ పండగను పిలుస్తారు. అయితే ఈ పండగ పేర్లు, ఆచారాలు భిన్నంగా ఉన్నప్పటికీ అన్ని వేడుకలు పంట శ్రేయస్సుతోపాటు కృతజ్ఞతతో ముడిపడి ఉంటాయి.

# సార్లంక గ్రామంలో అగ్నికి 40 పూరిగుడిసెలు దగ్ధం

**కాకినాడ, జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి మండలంలోని ఉప ప్రణాళిక ప్రాంతమైన సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదంలో 40 పూరిళ్లు తగులబడ్డాయి. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.సార్ లంక గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పందించారు. సహాయక చర్యలో పాల్గొనాలని అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన దుస్తులు, ఆహారం, టార్చిలైట్లను అందించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.




# కోనసీమలో సంక్రాంతి సంబరాలు

**రసవత్తరంగా పడవ పోటీలు**



**కోనసీమ జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు. ఇకపోతే గుంటూరు నగరంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పోటీలు నిర్వహించారు. మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.50 వేల చొప్పున బహుమతులు అందించారు. అనంతరం కోడిపందేలు నిర్వహించగా.. రాంబాబు, రోజా కోడి పుంజులను బరిలోకి వదిలారు. తాను ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నానని, గతంలో సత్తెనపల్లిలోనూ ఈ పోటీలు జరిగినట్లు అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్రంలో రాంబాబు అంటే సంక్రాంతి.. సంక్రాంతి అంటే రాంబాబు అంటూ అంబటికి రోజా కితాబిచ్చారు.

# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

**బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం**



**కోల్‌కతా, జనవరి 12( రిపబ్లిక్ న్యూస్)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్‌ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్‌ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్‌ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్‌ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com